విశాఖపట్టణం
ఆదివారం 16 ఆగస్టు 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:204 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ప్రత్యేక ఆకర్షణగా మోడీ వస్త్రధారణ

### బాందనీ తలపాగాతో అకట్టుకున్న ప్రధాని

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ 'బాంధనీ' తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన 'పాకెట్ స్క్వేర్'ను ప్రత్యేకంగా ..మిగతా 2లో

# చేతిలో జాతీయ జెండా..
# గుండెల్లో దేశ అజెండా

### వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047నాటికి సాకారం
### నీటి ప్రాజెక్టుల పూర్తికి ఇరిగేషన్ క్యాలెండర్
### రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు సామాజిక న్యాయం
### సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు
### అమరావతిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అమరావతి - జయజయహే)**

మన చేతిలో జాతీయ జెండా ఉండాలి, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలుగెత్తి చాటారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగురవేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాలు ముఖ్యమంత్రికి గౌరవ వందనం సమర్పించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను సీఎం సమీక్షించారు. పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తెలుగు నేల కూడా స్వాతంత్ర్య ..మిగతా 2లో



### మహిళలకు 33శాతం
## రిజర్వేషన్లు కల్పించాలి

### ఆ క్రెడిట్‌ను విపక్ష పార్టీలే తీసుకోవాలి
### అన్ని పార్టీలు ముందుకు రావాలి
### విధానాల రూపకల్పనలో మహిళల పాత్ర అవసరం
### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ పిలుపు

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం దేశ ప్రగతికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు విపక్షాలు సహకరించాలని కోరారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే దాని క్రెడిట్‌ను కూడా విపక్షాలే తీసుకోవచ్చని అన్నారు. ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని మహిళా రిజర్వేషన్లపై మాట్లాడారు. దేశ విధానాలను రూపొందించడంలో మహిళా ..మిగతా 2లో

## లోపాలుంటే సరి చేయాలి.. ధ్వంసం చేయరాదు

### రాజ్యాంగ హక్కులు దూషించడానికి కాదు
### ఏదైనా నమ్మే ముందు వాస్తవం తెలుసుకోవాలి
### డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం సరికాదు
### యువత పరిష్కారం చూపే శక్తిగా ఎదగాలి
### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు
### కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు



**(కాకినాడ - జయజయహే)**


స్వాతంత్రం కోసం ఒక తరం పోరాటం చేస్తే, మరో తరం దానిని కాపాడిందని, దేశ నిర్మాణానికి పునాదులు వేయాల్సిన బాధ్యత ప్రస్తుత తరంపై ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు దిశానిర్దేశం చేస్తూ.. 'వేగం అనేది సత్యం కాదు" అని, సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని నమ్మే ముందు అందులో వాస్తవం ఉందా లేదా అని ఆలోచించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను ఇతరులను దూషించడానికి కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. వ్యవస్థలో తప్పులుంటే వాటిని సరిదిద్దాలే తప్ప, ఆస్తులను ధ్వంసం చేయడం మార్పుకు మార్గం కాదని తన ఉద్యమ ప్రయాణాన్ని గుర్తు చేశారు. యువత ..మిగతా 2లో



### నేడు తెరుచుకోనున్న
## శబరిమల ఆలయం

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.



### స్త్రీశక్తి పథకానికి
## ఏడాది పూర్తి

### మహిళతో కలసి బస్సులో ప్రయాణించిన బాబు
### పథకం అమలు తీరుతెన్నులపై మహిళలతో సంభాషణ
### మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని వివరణ

**(అమరావతి - జయజయహే)**

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి నేటితో ఏడాది పూర్తైంది. మహిళల ఆర్థిక సాధికారత కోసం గతేడాది ఆగస్టు 15వ తేదీన 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సందర్భంగా స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో ..మిగతా 2లో

## 8 మంది సభ్యులున్నా రుణం

### డ్వాక్రా మహిళలకు శుభవార్త
### నిబంధనలు సడలించిన ప్రభుత్వం



**(అమరావతి - జయజయహే)**

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం రుణాలు అందిస్తున్న విషయం తెలిసిందే. గ్రూప్ మొత్తానికి కలిపి బ్యాంక్ ద్వారా రుణాలు అందిస్తోంది. ఈ రుణాల వడ్డీ రేటు చాలా తక్కువగా ఉండటంతో పాటు ప్రతీ నెలా ఈఎంఐ రూపంలో చెల్లించవచ్చు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ప్రభుత్వం ఈ రుణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఈ రుణాలను మహిళలు తమ ఆర్థిక, కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. గతంలో 10 మంది గ్రూపు సభ్యులు ఉంటేనే లోన్ ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఆ నిబంధనలను ప్రభుత్వం సడలించింది.

**8 మంది సభ్యులున్నా రుణం**

ఇకపై 10 మంది సభ్యులు లేకున్నా బ్యాంక్ రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎస్ఎల్‌బీసీకి ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ గ్రామీణ బ్యాంక్ సానుకూలంగా స్పందించింది. కనీసం 8 మంది సభ్యులు ఉన్నా రుణం మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇక నుంచి 10 మంది సభ్యుల నిబంధనను పక్కన పెట్టి 8 మంది ఉన్నా లోన్ మంజూరు ..మిగతా 3లో

## పవన్‌కు మళ్లీ అస్వస్థత

### తీవ్ర జ్వరంతో అనారోగ్యం
### కాకినాడలో స్వాతంత్ర్య వేడుకలకు
### షెడ్యూల్ రద్దు చేసి హుటాహుటిన పయనం

**(కాకినాడ - జయజయహే)**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో సాయంత్రం రాజ్‌భవన్ లో జరిగే ప్రతిష్టాత్మక "ఎట్ హోమ్" కార్యక్రమానికి పవన్ దూరమయ్యారు. డిప్యూటీ సీఎం, స్టార్ హీరో పవన్ కళ్యాణ్ కు వరుస ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. ఇటీవల కుడి భుజానికి సర్జరీ చేయించుకున్న ఆయన మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరం బారిన ..మిగతా 2లో

For a pure tomorrow.. జయహో

# మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

నాయకత్వం అత్యంత అవసరమని మోదీ అన్నారు. పంచాయతీలు, పురపాలక సంఘాలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మహిళా ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని చెప్పారు. స్థానిక సమస్యలను పరిష్కరించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. వారి నాయకత్వం ప్రజలకు సాధికారత కల్పిస్తోందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో పార్లమెంటులో 'నారీ శక్తి వందన అధినియమ్'ను ఆమోదించినట్లు ప్రధాని గుర్తుచేశారు. అయితే మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ప్రయత్నం గత 40 ఏళ్లుగా ఏదో ఒక కారణంతో రాజకీయ వివాదాలకు బలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



**'అన్ని పార్టీలు ముందుకు రావాలి'**

"ఎర్రకోట ప్రాంగణం నుంచి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. త్రివర్ణ పతాకం నీడలో నిలబడి ఈ పిలుపునిస్తున్నాను. మహిళల శక్తి, సామర్థ్యాలను గౌరవిస్తూ అన్ని పార్టీలు ముందుకు రావాలి. మన తల్లులు, సోదరీమణులకు రాష్ట్ర శాసనసభల్లో, లోక్‌సభలో 33 శాతం ప్రాతినిధ్యం వీలైనంత త్వరగా లభించేలా చూడాలి. తద్వారా భారతదేశ విధానాల రూపకల్పనలో వారు చురుకుగా పాల్గొనగలరు." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్-2023' అమలు ప్రక్రియ ముందుకు సాగలేదు. ఎందుకంటే ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లుకు రాజ్యాంగపరంగా అవసరమైన 'సభకు హాజరై, ఓటు వేసిన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ' లభించకపోవడంతో ఆ బిల్లు వీగిపోయింది. ఈ బిల్లు శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చేపట్టడాన్ని ప్రతిపాదించింది.

**'అనేక సవాళ్లు ఎదుర్కొన్నాం'**

దేశం గత కొన్నేళ్లుగా అనేక సవాళ్లను ఎదుర్కొందని ప్రధాని మోదీ అన్నారు. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఉక్రెయిన్, పశ్చిమాసియాలో యుద్ధాలు చెలరేగాయని, ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. "గత 21 ఏళ్లలో మనం ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొన్నాం. కోవిడ్ నుంచి బయటపడిన వెంటనే ఉక్రెయిన్, పశ్చిమాసియా నుంచి యుద్ధాలు చెలరేగుతున్నాయన్న వార్తలు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భవిష్యవాదులు ఎలాంటి అంచనాలు వేశారో దేవుడికే తెలియాలి" అని మోదీ వ్యాఖ్యానించారు. అయితే ఇలాంటి సంక్షోభాల మధ్య కూడా ప్రజా కేంద్రిత విధానాలతో దేశం ముందుకు సాగిందని ప్రధాని తెలిపారు. ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సంక్షోభాలను అధిగమించడంలో సహాయపడ్డాయని చెప్పారు. ఇదిలా ఉండగా దేశంలో మావోయిస్ట్ తీవ్రవాదం అంతిమ దశకు చేరుకుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో నక్సలిజం వల్ల ఎంతోమంది యువత భవిష్యత్తు నాశనమైందని పేర్కొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు దేశాన్ని నక్సల్స్ నుంచి విముక్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశామని, ఇప్పుడు అనేక ప్రాంతాలు నక్సల్స్ నుంచి విముక్తి పొంది అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. అయితే సాయుధ నక్సల్స్‌ను ఎదుర్కోవడంలో విజయం సాధించినప్పటికీ, అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న 'ఇంటెలెక్చువల్ నక్సల్స్'ను గుర్తించి, వారిని వేరు చేయాలని పిలుపునిచ్చారు.

# చేతిలో జాతీయ జెండా.. గుండెల్లో దేశ అజెండా

మొదటి పేజీ తరువాయి...



సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిందన్నారు. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలని సూచించారప. దేశం నాకు ఏం చేసిందని కాదు, దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు అమరావతి నా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు అవుతుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ. 25 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ. 35 వేల కోట్లతో 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్‌గా, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ- కార్బన్ న్యూట్రల్, నో పోల్ సిటీ, డీప్ టెక్ క్యాపిటల్‌గా అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిర్మాణమవుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత కావాలని అన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం మనల్ని ఐక్యం చేసిందని, స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు. నవ్యాంధ్ర యువ ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. యువత కలలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రభుత్వం సృష్టించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అద్భుతాలు సృష్టించాలని సూచించారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సాయం అందేలా ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. తల్లికివందనం సాయాన్ని ఖర్చులా చూడకుండా పిల్లల భవిష్యత్‌పై పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. బీసీలకు తమ ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా ఎస్సీలు కోరుకున్న వర్గీకరణను అమలు చేశామన్నారు. 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించాలనేది తమ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రభుత్వ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో 3 ప్రాంతాలు ఎదిగి, ప్రతీ జిల్లా ప్రగతి సాధించటమే నిజమైన అభివృద్ధి అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సామాజిక న్యాయం జరిగినప్పుడే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కోసం 10 సూత్రాలు రూపొందించుకున్నామని సీఎం అన్నారు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ ఉపాధి కల్పన, నైపుణ్యం - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత ఫార్మర్ - అగ్రిటెక్, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అనే ఈ 10 సూత్రాలతో విజన్ సాకారం చేద్దామని చంద్రబాబు ఆకాంక్షించారు. లక్ష్యాలకు తగ్గ కార్యాచరణలో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి యూనిట్‌గా తీసుకుని విజన్ యాక్షన్ ప్లాన్‌లు రూపొందించామన్నారు. 2014-19 మధ్య 13.5 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధి రేటు, 2019-24 మధ్య 10.3 శాతానికి పడిపోయిందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడంతో వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ వస్త్రధారణ

మొదటి పేజీ తరువాయి...

అలంకరించుకున్నారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# స్త్రీశక్తి పథకానికి ఏడాది పూర్తి

మొదటి పేజీ తరువాయి...

బస్సులో ప్రయాణం చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సీఎం క్యాంప్ కార్యాలయం వరకు బస్సులో మహిళలతో కలిసి ముఖ్యమంత్రి ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు తీరు తెన్నుల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళల కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. ఓ మహిళా రైతుతో సంభాషించిన ముఖ్యమంత్రి... ప్రభుత్వం ఇచ్చే పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. చేపలు అమ్ముకునే ఓ మహిళతో సీఎం మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా తనకు నెలకు రూ. 4 వేలు ఆదా అవుతోందని మత్స్యకార మహిళ తెలిపింది. మత్స్యకార మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు సీఎం. తనకు చక్కెర వ్యాధి ఉందని... ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే లబ్ధితో మందులు కొనుగోలు చేస్తున్నట్టు సదరు మహిళ వెల్లడించింది. ఆరోగ్య అలవాట్లు మార్చుకుంటే అనారోగ్యం దరిచేరదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఆరోగ్యం మెరుగ్గా ఉంటే... సంపాదనను మందుల కొనుగోలు ఖర్చులను ఆదా చేసుకోవచ్చని చెప్పారు. స్త్రీ శక్తి పథకం వల్ల తనకు నెలకు రూ. 1500 ఆదా అవుతోందని నంద్యాల నుంచి వచ్చిన ముస్లిం మహిళ తెలిపింది. స్త్రీ శక్తి పథకం సహా తనకు మొత్తంగా నాలుగు పథకాలు అందుతున్నాయని మహిళ పేర్కొంది. అలాగే విద్యార్థినులకు స్త్రీ శక్తి పథకం చాలా ఉపయోగంగా ఉందని ఓ యువతి వెల్లడించింది. స్త్రీ శక్తి పథకంతో పాటు.. నేతన్న సేవలో పథకం ద్వారా మరింత ఆదాయం వస్తోందని ఉమ్మడి అనంతపురానికి చెందిన చేనేత మహిళ తెలిపింది. ముడి సరుకు తెచ్చేందుకు... నేసిన చీరలను షాపులకు మార్కెటింగ్ చేసేందుకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణిస్తున్నామని మహిళ పేర్కొంది. గతంలో తన భర్త ఒక్కరే బయటకు వెళ్లి వ్యాపారం చేసేవారని... ఇప్పుడు తాను కూడా బయటకు వెళ్లి వ్యాపారాభివృద్ధి కోసం పని చేయగలుగుతున్నామని చేనేత మహిళ చెప్పుకొచ్చింది.పీలోని పేద, మధ్య తరగతి ప్రజలు, కుటుంబాల స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ తరహాలో తాను ముఖాముఖి అవుతున్నానని మహిళలకు సీఎం చంద్రబాబు చెప్పారు. 5 కేటగిరీల బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు అవుతోందని.. ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, ప్లలెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ కేటగిరీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో వివిధ వర్గాల మహిళలు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. రోజుకు 24 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారన్నారు. 9,978 బస్సుల్లో.. 7,631 బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలవుతోందని తెలిపారు. మొత్తం ంఖాఖిఅలో ఉన్న 76 శాతం బస్సుల్లో పథకం అమలు చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ముందు బస్సు ప్రయాణాల్లో మహిళల వాటా 40 శాతం ఉండగా.. పథకం అమలుతో 62 శాతం మహిళల ప్రయాణాలు పెరిగాయన్నారు. స్త్రీ శక్తి అమలుతో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాబోయే 10 ఏళ్లలో ఏయే లక్ష్యాలను నిర్దేశిరచుకున్నారంటూ సీఎం ప్రశ్నలు వేశారు. కోటి రూపాయల పెట్టుబడితో తన డ్వాక్రా సంఘం నుంచి వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కడప జిల్లాకు చెందని ముస్లిం మహిళ తెలిపింది. ఏఐ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా తాను ఎంచుకున్న సాఫ్ట్‌వేర్ రంగంలో టాప్ పొజిషన్‌లోకి వెళ్లాలని విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని వివరించింది. స్త్రీ శక్తి ద్వారా సుమారు రూ.3 వేలు ఆదా చేసుకోగలుగు తున్నామని యువతి తెలిపింది. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలతో మహిళలే ఎక్కువగా సంపాదిస్తు న్నారని.. తాము కూడా మరికొందరికి ఉపాధి చూపగలుగుతున్నామని పలువురు మహిళలు చెప్పుకొచ్చారు. అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని మహిళలు కోరగా.. రాజధానిలో మహిళల పర్యటనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాబోయే రోజుల్లో అందరి ఆదాయం పెరగాలి.. అందరి ఆరోగ్యం బాగుండాలి. అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారు... దీన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. బాగా వెనుకబడిన కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. వారిని ఆదుకునేలా... వారిలో చైతన్యం కలిగించేలా చేస్తున్నాం. అందరూ చదువుకుంటే మెరుగైన ఆలోచనలు వస్తాయి.. మంచి ఆలోచనలు వస్తే అభివృద్ధి అవుతారు. ఆ దిశగా మేం కృషి చేస్తున్నాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం' అని చెప్పారు. పీ4 పథకం ద్వారా కూడా పేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా మార్గదర్శులను ముందుకు తెస్తున్నామని సీఎం అన్నారు. డ్వాక్రా సంఘాలను తెచ్చానని.. ప్రోత్సహించానని తెలిపారు. రూ. 25 వేల కోట్లు డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉందని చెప్పారు. తీసుకున్న బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లింపులు జరుపుతున్నారని తెలిపారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలను ఎగవేస్తున్నాయని, డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లింపులు జరిపారని వెల్లడించారు. రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేశామన్నారు. ఇప్పుడు గంజాయి, బ్లేడ్ బ్యాచులను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు, అవగాహన పెంచేందుకు మహిళలు చొరవ తీసుకోవాలన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని మహిళలు ఓ కంట కనిపెడుతూ ఉండాలని తెలిపారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని సమాజంలో అశాంతిని రేకెత్తించే వారిని దూరం పెట్టే చైతన్యం ప్రతి ఒక్కరిలోనూ రావాలన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని భావిస్తుంటే... శాంతి భద్రతలకు విఘాతం కలిగించి మహిళలను కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శలు గుప్పించారు.



# లోపాలుంటే సరి చేయాలి.. ధ్వంసం చేయరాదు

మొదటి పేజీ తరువాయి...

డబ్బుకు ఓటు వేయకుండా, సమస్యలకు పరిష్కారం చూపే శక్తిగా ఎదిగి భారతదేశాన్ని నడిపించాలని ఆయన ఆకాంక్షించారు. కాకినాడలో జరిగిన భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ గీతాలాపన చేసి, పోలీసు దళాల నుంచి గౌరవ వందనం ఆయన స్వీకరించారు. డిప్యూటీ సీఎం సతీమణి అన్నా కొణిదెల ఈ వేడుకల్లో పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నపవన్ కళ్యాణ్, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఈ ఏడాది జాతీయ గీతం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం, 1923లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశానికి వేదికైన చారిత్రక నగరమైన కాకినాడలో ఈ ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో విశేషమని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయమైన 'వికసిత్ భారత్ 2047' సంకల్పంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తనవంతు బలమైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందిన రూ. 4,597 కోట్ల పన్ను వాటా నిధులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల కోసం 'అడవి తల్లి బాట' కార్యక్రమం కింద రూ. 78 కోట్లతో రహదారుల నిర్మాణం, అలాగే రూ. 8,000 కోట్లతో కోటి 30 లక్షల మందికి తాగునీరు అందించేలా మెగా వాటర్ గ్రిడ్ పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్రంలో పచ్చదనాన్ని 50% పెంచే లక్ష్యంతో 10 కోట్ల మొక్కల పెంపకాన్ని చేపట్టామని, మడ అడవుల సంరక్షణలో దేశంలోనే రెండో స్థానాన్ని సాధించామని ఆయన ప్రకటించారు. రైతు సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ. 20,000 సాగు సాయం అందిస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన డొంక రోడ్ల నిర్మాణానికి 'బిబి జీరామంజీ' పథకం ద్వారా 10,000 కిలోమీటర్ల మేర శ్రీకారం చుట్టామన్నారు. అలాగే పిఠాపురం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రూ. 1,000 కోట్లతో ఆసుపత్రులు, రహదారులు, దేవాలయాల పునరుద్ధరణ వంటి కీలక పనులు చేపట్టినట్లు తెలిపారు. మంగళగిరిలోని జనసేన పార్టీ సెంట్రల్ ఆఫీసులో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారీ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నేతలు జెండా వందనం సమర్పించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ సామినేని ఉదయభాను, జనసేన నేతలు అక్కల గాంధీ, బి పార్వతీ నాయుడు, పోతిరెడ్డి అనిత, ఎం నాగలక్ష్మి, బోడపాటి శివదత్, శివ పార్వతి, చందు సాంబశివ రావు, గంజి చిరంజీవి, రావి సౌజన్య, పాకనాటి రమాదేవి, పెనుగొండ సుబ్బారాయుడు, దాసరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ భద్రతా బాధ్యతలు స్వీకరణ

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

విమానాశ్రయ భద్రతను అధికారికంగా చేపట్టిన కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ప్రయాణికులకు సురక్షిత, భద్రమైన, అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యం: సీఐఎస్ఎఫ్ డీఐజీ డాక్టర్ ఎం.జి. రాఘవేంద్ర కుమార్ విమానయాన భద్రతలో సీఐఎస్ఎఫ్ అనుభవంతో అత్యున్నత భద్రతా ప్రమాణాల అమలు జీవీఐఎఎల్ యాజమాన్యం, విమానయాన సంస్థలతో సమన్వయంతో భద్రతా చర్యలు విమానాశ్రయ కార్యకలాపాలను సురక్షితంగా, సజావుగా నిర్వహిస్తామని వెల్లడి భద్రతతో పాటు ప్రయాణికుల సౌకర్యానికి సమ ప్రాధాన్యం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణ

# పవన్‌కు మళ్లీ అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

పడ్డారు. దీంతో భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా షెడ్యూల్ చేసిన ఈవెంట్లను క్యాన్సిల్ చేసుకున్నారు. ఇవాళ పవన్ కళ్యాణ్ కాకినాడలోని పరేడ్ మైదానంలో భార స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి హోదాలో పాల్గొన్నారు. అక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాసేపు అక్కడే గడిపారు.

**పవన్ కళ్యాణ్ కు జ్వరం**

కాకినాడలో కార్యక్రమం ముగించుకుని పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం వెళ్లారు. అక్కడ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఆ సమయంలో జ్వరం తీవ్రత పెరగడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే నిలిపివేశారు. రాజమహేంద్రవరంలో వైద్య నిపుణులు పవన్ కళ్యాణ్ ను పరీక్షించారు. వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన విశ్రాంతి అవసరమని సూచించారు. దీంతో తన కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ క్యాన్సిల్ చేసుకున్నారు. ఆనవాయితీగా నిర్వహించే 'ఎట్ హోమ్' కార్యక్రమానికి కూడా ఆయన దూరం కానున్నారు. జ్వరం కొంత తగ్గగానే పవన్ కళ్యాణ్ హైదరాబాద్ బయలుదేరనున్నారు.

**భుజం శస్త్రచికిత్స**

పవన్ కళ్యాణ్ కుడి భుజానికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన సంగతి తెలిసిందే. వరుస రాజకీయ పర్యటనలు, అధికారిక సమీక్షలు, స్వాతంత్ర్య దినోత్సవ బిజీ షెడ్యూల్ వల్ల ఆయనకు తగినంత విశ్రాంతి లభించలేదు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ చేరుకున్న వెంటనే భుజం శస్త్రచికిత్స అనంతర ఫిజియోథెరపీ ప్రోటోకాల్‌పై నిపుణులైన వైద్యుల సలహాలు స్వీకరించనున్నారు పవన్ కళ్యాణ్. తీవ్ర జ్వరం, శస్త్రచికిత్స తర్వాతి అలసట వల్ల రాబోయే 2-3 రోజుల పాటు ఆయన తన అధికారిక సమీక్షలు, పాలనా పరమైన భేటీలను వాయిదా వేసుకునే అవకాశం ఉంది. కంటిన్యూయస్ పొలిటికల్ షెడ్యూల్స్, ప్రభుత్వ బాధ్యతలతో పాటు సర్జరీ తర్వాతి రికవరీ కాలంలో సరైన విశ్రాంతి లేకపోవడమే పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై ప్రభావం చూపింది. స్వల్ప విరామం అనంతరం ఆయన తిరిగి కోలుకుని పాలనా వ్యవహారాల్లో క్రియాశీలకం కానున్నారు. అయితే పవన్ కళ్యాణ్ నుంచి నెక్ట్స్ సినిమా ఎప్పుడు వస్తుందని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో ఓజీ 2 పట్టాలెక్కాల్సి ఉంది. కానీ పవన్ కళ్యాణ్ కు అరోగ్యం పరంగా సవాళ్లు ఎదురవుతున్నాయి.

# వైఎస్ కుటుంబంతోనే రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలు

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే :**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు పీలా ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశం అంటే కేవలం భూభాగం కాదని, భిన్న కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు ఐక్యతతో జీవించే పూర్ణకుంభమని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించిందని కె.కె. రాజు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అన్ని వర్గాల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయని అన్నారు. కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను



అమలు చేశారని కె.కె. రాజు గుర్తుచేశారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కె.కె. రాజు తెలిపారు. విద్యారంగంలో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన జగనన్న విద్యా కానుక వంటి కార్యక్రమాలు పేద విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగులకు భరోసా, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల హక్కులు, విధులు పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , పార్టీ నాయకులు దేవుడు, రొంగలి జగన్నాధం, సతీష్ వర్మ, డాక్టర్ జహీర్ అహ్మద్, మంచ నాగ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు



# కేన్సర్ బాలునికి బెస్ట్ ఫ్రెండ్ టీం ఆర్థిక చేయూత

**అగనంపూడి, ఆగస్టు 15, జయ జయహే**

కేన్సర్‌తో బాధపడుతున్న ఓ బాలుని కుటుంబానికి అగనంపూడికి చెందిన బెస్ట్ ఫ్రెండ్ టీం ఆర్థికంగా చేయూతనిచ్చింది. తుని సమీపంలోని హంసవరం గ్రామానికి చెందిన మోక్షిత్ స్థానిక హోమీ బాబా కాన్సర్ హాస్పిటల్లో బోన్ కేన్సర్ కి చికిత్స జరుగుతోంది. ఈ చికిత్సకు దాదాపు రూ. 12 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో స్థానిక డాక్టర్ తాతాజీ తమ వంతు చిన్న సాయం అనే వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేసి ఆ గ్రూపులో ఫ్రెండ్స్ అందరిని యాడ్ చేసి వారి ద్వారా 10 రోజుల్లో రూ. 80 వేలు సేకరించి శనివారం పంద్రాగష్టు సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ తాతాజీ, బెస్ట్ ఫ్రెండ్ టీం లేమర్తి, సభ్యులు బలిరెడ్డి సత్యనారాయణ, విశాఖ జిల్లా ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ సుబ్రహ్మణ్యం, ఈనాడు శ్రీను , పెద్దలు పాల్గొన్నారు.



# చెంచు పిల్లలకు స్కూల్ సామాగ్రి పంపిణీ

### ఏఎసఆర్ నగర్లో ఘనంగా జెండా పండుగ

**పాడేరు, ఆగస్టు 15, జయ జయహే**

దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిన్నంటిన వేళ, అల్లూరి సీతారామరాజు నగర్‌లో నివసిస్తున్న చెంచు కుటుంబాల పిల్లల మోహాల్లో 'ప్లాస్టిక్ ఫర్ చేంజ' సంస్థ సరికొత్త వెలుగులు నింపింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చెంచు సామాజికవర్గానికి చెందిన 30 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యా, నిత్యావసర సామాగ్రిని పంపిణీ చేశారు.'ప్లాస్టిక్ ఫర్ చేంజ' కంపెనీ ప్రతినిధి ఎస్. సత్యవేణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పిల్లల భవిష్యత్తుకు, వారి చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం అందించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్, రెయిన్ కోట్, హైజీన్ కిట్, ఆయిల్ క్రేయాన్స్, నోట్ బుక్స్, చెప్పులు, జామెట్రీ బాక్స్, పెన్, పెన్సిల్ కిట్‌లను పూర్తి స్థాయిలో అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక గ్రామ పెద్దలు నల్లబోతుల సతీష్, ఆవుల యాకోబు, నల్లబోతుల నారాయణ, నల్లబోతుల జాను, బీరం ధనలక్ష్మి, ఎన్. రమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచు పిల్లల విద్యాభివృద్ధికి ప్లాస్టిక్ ఫర్ చేంజ్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లబ్ధి పొందిన పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో వెల్లివిరిసిన స్వాతంత్ర్య స్ఫూర్తి

### - రెండు రోజుల ప్రదర్శనను ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్

### - ఆకట్టుకున్న 170కి పైగా ఎగ్జిబిట్స్

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే**

సామాజిక స్పృహతో కూడిన సేవాభావాన్ని పెంపొందించుకోవాలని విశాఖ ఎంపీ శ్రీ భరత్ విద్యార్థులకు సూచించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదినోత్సవాలు, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్, ఏపీ అండ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంవీపీ శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో స్పిరిట్ ఆఫ్ ఇండిపెండెన్స్- ఒన్ నేషన్, ఒన్ స్పిరిట, ఒన్ హార్ట్ అనే ఇతివృత్తంతో ద్విదిన ప్రదర్శన-సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ సత్యసాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ స్కూల్స్ మార్గదర్శకత్వంలో ఆగస్టు 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్యంలోని భౌతిక, మేధో, ఆధ్యాత్మిక కోణాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, స్వీయ క్రమశిక్షణ, స్వావలంబన, సత్ప్రవర్తన, నాయకత్వ లక్షణాలు, మానవతా విలువలు,



సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో నేర్చుకుంటున్న విలువలను జీవితంలో ఆచరిస్తూ బాధ్యతాయుతమైన, ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల్లో నైతిక, మానవతా విలువలను పెంపొందిస్తున్న శ్రీ సత్యసాయి విద్యావిహార్ యాజమాన్యం కృషిని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్వేచ్ఛగా ప్రశ్నలు అడగాలని ప్రోత్సహించగా, మంచి నాయకులుగా ఎలా ఎదగాలి? ప్రజలను సానుకూలంగా ఎలా ప్రభావితం చేయాలి? పోటీ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఎలా సాధించాలి? మెరుగైన సమాజ నిర్మాణానికి ఎలా దోహదపడాలి? వంటి ఆలోచనాత్మక ప్రశ్నలను సంధించడంతో వాటికి శ్రీ శ్రీభరత్ నిత్య జీవితంలోని ఉదాహరణలతో ఆప్యాయంగా సమాధానమిస్తూ, విద్యా విజయాలతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యత, సామాజిక స్పృహ, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ద్విదిన ప్రదర్శనలో 500 మందికి పైగా విద్యార్థులు 170కి పైగా ఎగ్జిబిట్స్ ఏర్పాటు చేయగా, 300 మందికి పైగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ స్కూల్స్ కన్వీనర్ త్రిభువన్ సచ్‌దేవ్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్ సభ్య కార్యదర్శి ఎం.వి.ఆర్. శేషసాయి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, పాఠశాల గవర్నింగ్ బాడీ సభ్యులు పి.ఆర్.ఎస్.ఎన్. నాయుడు, శ్రీ సత్యసాయి విద్యావిహార్ పూర్వ ప్రిన్సిపాల్, శ్రీ సత్యసాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ స్కూల్స్ సభ్యురాలు ఎ. కౌసల్య, పాఠశాల గవర్నింగ్ బాడీ సభ్యురాలు బి. శ్రీదేవి, ప్రిన్సిపాల్ చెకూరి వరలక్ష్మి, పాఠశాల మొదటి కన్వీనర్ టి.కె. రాధి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# షిప్‌యార్డుకు అసలైన మూలధనం ఉద్యోగులే..!

### సీఎండీ రియర్ అడ్మిరల్ చంద్రశేఖరన్ రఘురామ్

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే :**

ఉద్యోగులను షిప్‌యార్డ్‌కు నిజమైన మూలధనం ఉద్యోగులేనని షిప్‌యార్డు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రియర్ అడ్మిరల్ చంద్రశేఖరన్ రఘురామ్ అన్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం హెచఎసఎల్ కాలనీ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి. షిప్‌యార్డు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రియర్ అడ్మిరల్ చంద్రశేఖరన్ రఘురామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. యంత్రాలు, సాంకేతికత మరియు మూలధనాన్ని కొనుగోలు చేయవచ్చని, అయితే ఒక వెల్డర్ చేతిలోని నైపుణ్యం, ఒక టెక్నీషియన్‌లోని క్రమశిక్షణ, అనుభవజ్ఞుడైన అధికారి యొక్క విచక్షణను కొనుగోలు చేయలేమని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్య సాధన దిశగా, వ్యూహాత్మక ప్లాట్‌ఫామ్‌లు, రీఫిట్లు మరియు నమ్మకమైన డెలివరీ కోసం దేశం మొదటగా ఆశ్రయించే షిప్‌యార్డ్‌గా హెచఎసఎల్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. 1941 నుంచి షిప్‌యార్డ్ కొనసాగిస్తున్న ఘనమైన వారసత్వాన్ని



గుర్తుచేస్తూ, భారత జెండా కింద నిర్మించబడిన ప్రతి నౌక, మరమ్మతు చేయబడిన ప్రతి ఓడ "మనకు స్వాతంత్ర్యం అందించేందుకు చేసిన త్యాగాలకు నివాళి" అని ఆయన పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, వ్యూహాత్మక ప్లాట్‌ఫామ్‌లు, క్లిష్టమైన నౌకా నిర్మాణం మరియు రీఫిట్ రంగాల్లో హెచఎసఎల్ కొనసాగిస్తున్న సేవలు స్వయం సమృద్ధి, సురక్షిత భారతదేశ నిర్మాణానికి చేస్తున్న ముఖ్యమైన కృషిగా ఆయన పేర్కొన్నారు.

"హెచఎసఎల్ కేవలం నౌకలను నిర్మించదు. ఇది సమాజాన్ని, బాధ్యతను మరియు పచ్చని భవిష్యత్తును కూడా నిర్మిస్తుంది," అని సీఎండీ పేర్కొన్నారు. బలమైన షిప్‌యార్డ్ అంటే బలమైన సమాజం కూడా కావాలని ఆయన అన్నారు. ఉద్యోగుల




సంక్షేమం, శిక్షణ మరియు జీవన ప్రమాణాల మెరుగుదలకు హెచఎసఎల్ ఇస్తున్న ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ, హెచఎసఎల్ బృందంకు నిరంతరం అండగా నిలుస్తున్న కుటుంబాల నిశ్శబ్ద సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే క్లీన్ అండ్ గ్రీన్ పోటీలో విజేతలను సత్కరించారు. సీఎండీ మరియు డైరెక్టర్లు "ఏక్ పేడ్ మా కే నామ" కార్యక్రమం కింద మొక్కలు నాటారు. దీంతో పర్యావరణ పరిరక్షణ పట్ల హెచఎసఎల్ తన నిబద్ధతను మరింతగా చాటుకుంది. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చాయి.

# తల్లకిందులుగా జాతీయ జెండా

### చంద్రంపాలెం స్కూల్ సంఘటనపై గంటా ఆగ్రహం

### విచారణకు ఆదేశం

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే**



చంద్రంపాలెం హైస్కూల్ లో తల్లకిందులుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సంఘటనపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సహా ప్రముఖులు ఎవరినీ ఆహ్వానించకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడమేమిటని హెడ్ మాస్టర్ వెంకట్రావు వైఖరి పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆర్జేడీ విజయ్ భాస్కర్, డీఈఓ ప్రేమ్ కుమార్ లను శనివారం ఆదేశించారు. హెడ్ మాస్టర్ తమను వేధింపులకు గురిచేస్తున్నారని చంద్రంపాలెం హైస్కూల్ టీచర్లు పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సెలవుపై వెళ్లిన వెంకట్రావు ఇటీవల విధుల్లో చేరిన తర్వాత అదే విధంగా వ్యవహరిస్తున్నారని టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ఇదే పంథా కొనసాగితే హైస్కూల్ లో మరిన్ని సమస్యలు తలెత్తుతాయని గంటా పేర్కొన్నారు. ఆయన స్థానంలో ముగ్గురు హెడ్ మాస్టర్ల పేర్లతో ఒక జాబితా తయారు చేయాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ముగ్గురిలో ఒకరిని హెడ్ మాస్టర్ గా ఎంపిక చేద్దామని చెప్పారు.

# పిల్లల్లో దేశ భక్తి పెంపొందించాలి

### క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే :**



పిల్లల్లో దేశ భక్తి పెంపొందించేలా పెంచాల్సిన అవసరం ఉందని వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 26వ వార్డులోని లలిత నగర్ లోని బోర వారి వీధిలో వార్డు అధ్యక్షుడు బొడ్డేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అందువలన ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు దేశభక్తి భావం పెంపొందించే విధంగా వారిని పెంచవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మన పూర్వీకులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమే ఈనాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువులని అందువలన మనమందరం స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన పెద్దల సిద్ధాంతాలను, ఆశయాలను అనుసరించి భారతదేశ పౌరులుగా మన కర్తవ్యాన్ని నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు. వార్డు అధ్యక్షుడు బొడ్డేటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర స్ఫూర్తిని ప్రజల్లోకి నింపే విధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మనమందరం ఐక్యంగా పనిచేయవలసిన అవసరం ఉన్నదని సత్యమేవ జయతే అనే నినాదాన్ని మనందరం ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బోగవిల్లి గోవింద, తదితర నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్యవతికి ప్రశంసా పత్రం అందించిన మంత్రి అనగాని

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే**



వీఎంఆర్‌డీఏ ఉద్యోగి కాకాడ సత్యవతికి రాష్ట్ర రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసా పత్రం అందజేశారు. పుష్కర కాలంగా వీఎంఆర్‌డీఏలోని ప్లానింగ్, రెవెన్యూ, లీగల్, అకౌంట్స్ విభాగాల్లో సేవలందించిన సత్యవతిని అధికారులు ప్రశంసించారు. గతంలోనూ మెట్రో కమిషనర్‌ల నుంచి ప్రశంసా పత్రాలను అందుకున్న ఆమె శనివారం పోలీస్ బ్యారెక్స్‌లో జరిగిన పంద్రాగష్టు వేడుకల్లో మంత్రి సత్యప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీ కృష్ణ తదితరుల సమక్షంలో ప్రశంసలందుకున్నారు.

# 8 మంది సభ్యులున్నా రుణం

మొదటి పేజీ తరువాయి...


చేస్తామని ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో 30 వేల సంఘాలకు లబ్ది చేకూరనుంది. అయితే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరహాలోనే మిగిలిన బ్యాంకులు కూడా నిబంధనల్లో సడలింపులు ఇవ్వాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. దీని వల్ల మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బ్యాంకులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు.

**10 మంది కంటే తక్కువ ఉంటే..?**

10 మంది కంటే తక్కువ సభ్యులున్న సంఘాలకు రుణం మంజూరు చేసేందుకు ఏపీ గ్రామీణ బ్యాంకు కొన్ని నిబంధనలు విధించింది. సభ్యులు వలస వెళ్లడం, మరణించిన సందర్భాలు, పాత బకాయిలు ఉండటం, సంఘంలో అక్రమాలు వంటి అంశాలను పరిశీలిస్తామని తెలిపింది. డ్వాక్రా సంఘాలు ప్రత్యేక తీర్మానం చేసి బ్యాంకులకు సమర్పించాలి. రుణ సడలింపు పొందాక ఆరు నెలల్లోపు సంఘాలు సభ్యుల సంఖ్యను 10కి పెంచుకోవాలి. ఈ నిబంధనలు పాటిస్తేనే రుణం మంజూరు చేస్తామని స్పష్టం చేసింది. స్త్రీనిధి పథకం ద్వారా ప్రభుత్వం రూ.3 లక్షల వరకు రుణం అందిస్తోంది. ఈ నిధులతో కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్, పచ్చళ్లు, పిండి పదార్థాలు, స్నాక్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఎప్పటినుంచో ప్రభుత్వం ఈ రుణాలను అందిస్తోంది. దీని ద్వారా లక్షలాది మంది డ్వాక్రా సంఘాలు లబ్ది పొందుతున్నాయి. కాగా రుణంతో పాటు మహిళలకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతోంది.

For a pure tomorrow.. జయహో

# అంజనా దేవి: విశ్వాసం, మాతృత్వం.. ధర్మబాటలో పిల్లలను నడిపించిన తల్లి



## క్షీరసాగర మధనం

అంతర్వాణి

పురాణ ఇతిహాసాలలో అయినా ప్రస్తుత సమాజంలో అయినా మధనం అనేది ఒక ప్రక్రియ. జీవితం అనగా కలిమి లేములు కష్టసుఖాలు కలబోత.మానవ జీవితంలో కొన్ని కొన్ని సార్లు మధన ప్రక్రియ జరుపుతూ ఉంటాము. మధనం అనగా బాగా చిలుకుట. కొన్నిసార్లు జీవితంలో జరిగిన సంఘటనలను ఎక్కువగా తలుచుకుని బాధపడుతూ కృంగిపోయేవారు చాలామంది ఉంటారు. ఒక సాధన మొదలైన తరువాత అనేక రకాలైన ఒడిదుడుకులు, క్లిష్ట పరిస్థితులు, కొన్ని కొన్ని అంతరాయములు చాలా సర్వసాధారణము. వాటిని ఎదుర్కొని మనం నిలబడగలిగితే జీవిత పరమార్ధాన్ని మనం చవి చూసి జీవిత మకరంద ధారను కైవసం చేసుకోవచ్చు.

క్షీరసాగర మధనశీ దేవతలు రాక్షసులు జరుపుతున్న సమయంలో వాసుకి పామును చూస్తే అర్ధం అవుతుంది. మానవ జీవితంలో కోరికలు భయాలు ఒకసారి అటు ఒకసారి ఇటు లాగుతూ ఉంటాయి. కానీ మంధర పర్వతం మాత్రం సాధన పట్టుదల తో ఎంతో కష్టపడింది. ఎంతటి బాధనైనా భరించింది. ఆ విషయాన్ని మనం ఆలోచిస్తే అది వాస్తవం. అటువంటి విధంగా జీవితంలో మనం కూడా ఎదురయ్యే ఆటుపోట్లకు ఎదురీది నిలబడగలిగితేనే లక్ష్యాన్ని సాధించగము. ఎంత ఎదురీది నిలిచినా ప్రప్రథమంగా మనం అందరం ఎదుర్కొనేది చెడు ఫలితమే. అదే ఆరోజు క్షీర సాగర మధనశీలో నుండి ఉద్భవించిన ఆలాహలము. ఆ ఆలాహలాన్ని కూడా ఎంతో ధైర్యంతో తన గరళం లో ఉంచుకున్న గరళ కంఠుడు మన గమన దిశ నిర్దేశి. ఎన్నో విధాలుగా ఎన్నో వైఫల్యాలను మానవులు చవిచూసిన కూడా పట్టుదలతో శ్రమించి తనదైన ఆలోచన తో నిరంతరం సాధన చేస్తే ఆఖరికి క్షీరసాగర మధనములో అమృతం లభించినట్లుగానే మన జీవితాల్లో కూడా సుధారసామృత ధార మన అంతర్వాణిలో కురుస్తుంది.అదే మంచి సన్మార్గ ప్రక్రియ. అలసిపోకుండా నిరంతరంగా సత్ సాధన చేయడం ద్వారా దేనినైనా సునాయాసంగా సాధించగలుగుతాము. ఇది కేవలం ఆలోచనలోనే కాకుండా ఆచరణలో ఉ ంచవలసిన జీవన అధ్యయన ప్రక్రియ.



రచన...
ఏ. బాల సౌజన్యకుమారి
తెలుగు ఆచార్యులు
అనకాపల్లి

### భక్తికి ప్రతిరూపమైన అంజనా దేవి

**రామాయణ సంప్రదాయంలో అంజనా దేవి హనుమంతుడి తల్లిగా ప్రత్యేక స్థానం పొందింది. ఆమె పాత్ర విస్తృతంగా ప్రస్తావించబడకపోయినా, హనుమంతుడి వ్యక్తిత్వ నిర్మాణంలో ఆమె ప్రభావం ఎంతో గొప్పది. భక్తి, తపస్సు, విశ్వాసం, త్యాగం, మాతృప్రేమ---ఈ విలువల సమన్వయమే అంజనా దేవి వ్యక్తిత్వాన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది.**




**తపస్సు నుంచి మాతృత్వం వరకు**

పురాణ సంప్రదాయాల ప్రకారం అంజనా దేవి శివభక్తురాలు. ఆమె చేసిన తపస్సు, భక్తి, సంకల్పం ఫలితంగానే హనుమంతుడి జననం జరిగింది. అందువల్ల హనుమంతుడి జన్మకథలోనే భక్తి, దైవానుగ్రహం, ధర్మసంకల్పం వంటి భావాలు అంతర్లీనంగా కనిపిస్తాయి. ఇది ఆధునిక తల్లిదండ్రులకు కూడా ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది. పిల్లల వ్యక్తిత్వ నిర్మాణం వారి పుట్టుకతోనే పూర్తికాదు; తల్లిదండ్రుల ఆలోచనలు, విలువలు, ప్రవర్తన, సంస్కారం వారి ఎదుగుదలపై లోతైన ప్రభావాన్ని చూపుతాయి.

**బలానికి మించి సంస్కారం**

హనుమంతుడు అపారమైన శారీరక బలం, ధైర్యం, జ్ఞానం, చాతుర్యం కలిగినవాడు. అయితే అతని గొప్పతనం కేవలం బలంలో లేదు. వినయం, భక్తి, విధేయత, సేవాభావం, ధర్మనిబద్ధత అతని వ్యక్తిత్వానికి అసలు బలం.

ఈ విలువలను అంజనా దేవి మాతృసంస్కారంతో అనుసంధానించడం రామాయణ సంప్రదాయంలో కనిపించే ముఖ్యమైన భావన. శక్తి ఉన్నవాడు దాన్ని స్వార్థానికి కాకుండా ధర్మానికి వినియోగించాలి అనే సందేశం హనుమంతుడి జీవితం ద్వారా ప్రతిఫలిస్తుంది.

**పిల్లల ప్రతిభకు సరైన దిశ అవసరం**

నేటి తల్లిదండ్రులు పిల్లల విద్య, ఉద్యోగం, పోటీ పరీక్షలు, సాంకేతిక నైపుణ్యాలు, ఆర్థిక భవిష్యత్తుపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇవన్నీ అవసరమే. అయితే ప్రతిభకు విలువలు తోడైతేనే అది సమాజానికి ఉపయోగపడుతుంది.

అంజనా దేవి పాత్ర మనకు చెప్పే ప్రధాన పాఠం ఇదే---పిల్లలకు సామర్థ్యాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, ఆ సామర్థ్యాన్ని ఏ దిశలో ఉపయోగించాలో నేర్పడం కూడా తల్లిదండ్రుల బాధ్యత.

**మాతృత్వం అంటే మార్గదర్శకత్వం**

అంజనా దేవి మాతృత్వం కేవలం తన కుమారుడిపై ప్రేమ చూపించడంలో పరిమితం కాదు. తన కుమారుడి శక్తి, ప్రతిభ, సామర్థ్యాలు ధర్మసేవకు ఉపయోగపడాలనే విలువను ప్రతిబింబించే తల్లిగా ఆమెను చూడవచ్చు.

ఆధునిక సమాజంలో కూడా తల్లిదండ్రులు పిల్లలను కేవలం వ్యక్తిగత విజయాల కోసం కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. కుటుంబం పిల్లలకు మొదటి పాఠశాల అయితే, తల్లిదండ్రులే వారి తొలి గురువులు.

**విజయంతో పాటు విలువలు కూడా**

ఈ రోజుల్లో పిల్లలు చిన్న వయసులోనే సాంకేతిక పరిజ్ఞానం, పోటీ, కెరీర్, భౌతిక విజయాల ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యతో పాటు నిజాయితీ, దయ, క్రమశిక్షణ, సేవాభావం, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను పెంపొందించడం అత్యవసరం.

అంజనా దేవి ప్రతీకగా నిలిచే మాతృత్వం మనకు గుర్తుచేసేది---విజయం సాధించడం ఎంత ముఖ్యమో, ఆ విజయాన్ని న్యాయబద్ధమైన మార్గంలో వినియోగించడం కూడా అంతే ముఖ్యం.

**మహిళా శక్తికి ప్రతీక**

అంజనా దేవి కథలో మహిళా శక్తి కూడా ప్రతిఫలిస్తుంది. తపస్సు, సంకల్పం, విశ్వాసం, మాతృత్వం వంటి శక్తులను సమన్వయపరిచిన స్త్రీగా ఆమెను భారతీయ పురాణ సంప్రదాయం స్మరిస్తుంది.

మాతృత్వాన్ని కేవలం కుటుంబ బాధ్యతగా కాకుండా, ఒక తరాన్ని విలువలతో తీర్చిదిద్దే సృజనాత్మక శక్తిగా చూడటానికి అంజనా దేవి జీవితం ఒక ప్రతీకగా నిలుస్తుంది.

**నేటి తల్లిదండ్రులకు అంజనా దేవి సందేశం**

అంజనా దేవి కథను ఆధునిక దృష్టితో చూస్తే కొన్ని ముఖ్యమైన సందేశాలు స్పష్టమవుతాయి:

పిల్లలకు విద్యతో పాటు విలువలను నేర్పాలి.

ప్రతిభకు వినయం, శక్తికి బాధ్యత తోడవాలి.

విజయాన్ని సమాజహితానికి ఉపయోగించే భావన పెంపొందించాలి.

పిల్లలపై ప్రేమతో పాటు సరైన మార్గదర్శకత్వం అందించాలి.

భౌతిక విజయంతో పాటు మానవత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**ముగింపు: మాతృత్వానికి ఆధ్యాత్మిక అర్థం**

అంజనా దేవి మనకు అందించే శాశ్వత సందేశం---నిజమైన మాతృత్వం పిల్లలను ప్రపంచంలో విజయం సాధించేలా చేయడమే కాదు; ధర్మం, మానవత్వం, సేవ, కరుణల మార్గంలో నడిచేలా చేయడం కూడా.

హనుమంతుడి అపారమైన శక్తి వెనుక అతని భక్తి, వినయం, ధర్మనిబద్ధత నిలిచాయి. ఆ విలువలను ప్రతీకాత్మకంగా అంజనా దేవి మాతృసంస్కారంతో అనుసంధానించవచ్చు.

"పిల్లలకు రెక్కలు ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత; ఆ రెక్కలను ఏ దిశలో విప్పాలో నేర్పడం అంతకంటే గొప్ప బాధ్యత."

అందుకే అంజనా దేవి మాతృత్వానికి ఆధ్యాత్మిక రూపం, విశ్వాసానికి ప్రతీక, విలువలతో కూడిన పెంపకానికి ఆదర్శం గా నేటికీ స్ఫూర్తినిస్తుంది.



ప్రొఫెసర్
విశ్వేశ్వర రావు
చెనమల్లు

---

## ఎందరో మహనీయులు అందరికీ వందనాలు!

మాడుగుల మట్టిలో మాణిక్యం
త్యాగధనుడు.. అమరయ్య
స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక వ్యాసం

**ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు..చరిత్ర పుటల్లో ఎందరో మహానుభావులు నిత్యం స్మరణీయంగా నిలుస్తుంటారు. కొందరు పదవుల కోసం, అధికారాల కోసం పోరాడితే.. మరికొందరు జాతి కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వాన్ని, ఆయువును త్యాగం చేస్తారు. అటువంటి అరుదైన త్యాగధనుల కోవకు చెందిన వారు విశాఖ జిల్లా మాడుగుల గడ్డపై భీమన్న శెట్టి చిన్నయమ్మ దంపతుల తృతీయ సంతానంగా 1897 మార్చి 25న జన్మించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పుట్టా అమరయ్య శ్రేష్టి (1897--1970). ఆయన జీవితం కేవలం ఒక వ్యక్తి చరిత్ర మాత్రమే కాదు, ఒక ప్రాంతపు పోరాట పటిమకు, అంకితభావానికి నిలువుటెలుతురు.**

**విద్యను వదిలి.. జాతీయ ఉద్యమంలోకి..**

అవి స్వతంత్ర ఉద్యమానికి కట్టలు తెచ్చుకుంటున్న రోజులవి. బానిస చదువులు వదిలి బడిలో నుంచి బయటికి రండన్నా మహాత్మా గాంధీ పిలుపునందుకొని ఉన్నత విద్యకు స్వస్థ పలికారు.

అది 1921వ సంవత్సరం.. భారతదేశంలో స్వాతంత్ర్య కాంక్ష ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సమయం. మహాత్మా గాంధీ



పిలుపునిచ్చిన "సహాయ నిరాకరణోద్యమం" దేశాన్ని ఒక ఊపు ఊపుతోంది. అప్పట్లో విశాఖపట్నంలోని ప్రతిష్టాత్మక ఏ.వి.ఎన్ కళాశాలలో ఉన్నత చదువులు చదువుకుంటున్న యువకుడు అమరయ్య, గాంధీజీ పిలుపునకు ముగ్ధుడయ్యారు. దేశం బానిసత్వంలో మగ్గిపోతుంటే చదువులు, వ్యక్తిగత భవిష్యత్తు ముఖ్యం కాదని భావించారు. తక్షణమే చదువును మధ్యలోనే వదిలి, ఉద్యమ బాట పట్టారు.

**జైలు గోడల మధ్య అచంచల దీక్ష**

విశాఖలో టౌన్ హాల్ ఎదురుగా1930లో జరిగిన చారిత్రాత్మక ఉప్పు సత్యాగ్రహంలో అమరయ్య అత్యంత క్రియాశీలకంగా పాల్గొన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ, పోలీసుల కళ్లు గప్పి రహస్యంగా ఉద్యమ కార్యకలాపాలు నిర్వహించారు. చివరకు ఆంగ్లేయుల చేతికి చిక్కి, బరంపురం, రాయవేలూరు జైళ్లలో సుమారు రెండేళ్ల పాటు కఠిన కారాగార శిక్ష అనుభవించారు. ఆ కఠినమైన జైలు పరిస్థితుల్లోనూ ఆయనకు కాశీనాథుని నాగేశ్వరరావు, బెజవాడ గోపాల్ రెడ్డి, తెన్నేటి విశ్వనాథం, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి దిగ్గజ నాయకులతో పరిచయం ఏర్పడింది. వారి మార్గ దర్శకత్వంలో స్వాతంత్ర్య ఉద్యమ వ్యూహాలను అమలు చేశారు.

**అమరయ్య ఇంట్లో వి వి గిరి ఆవాసం**

మాడుగులలో వి.వి. గిరి చారిత్రాత్మక ఆవాసం

అమరయ్య దేశభక్తికి అతిపెద్ద నిదర్శనం – ఆయన తన సొంత ఇంటినే స్వాతంత్ర్య ఉద్యమ కేంద్రంగా మార్చుకోవడం. ఆయన జైలులో ఉన్న సమయంలో, మాడుగులలో ఉద్యమం నీరుగారకూడదని భావించి, అప్పటి ప్రముఖ నాయకులు, భవిష్యత్తు భారత రాష్ట్రపతి అయిన వరాహగిరి వెంకటగిరి (వి.వి. గిరి) ని మాడుగులకు పంపారు. అమరయ్య నివాసంలోనే సుమారు ఆరు నెలల పాటు ఉండి, స్థానిక ప్రజల్లో చైతన్యం నింపారు.

స్వాతంత్ర్యం తర్వాత.. నిస్వార్థ సేవామూర్తి

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక చాలామంది నాయకులు పదవుల వెంట పరిగెత్తారు. కానీ అమరయ్య వాటికి పూర్తిగా దూరంగా ఉంటూ, ప్రజా క్షేమం కోసం తన ఆస్తులను త్యాగం చేశారు. వందలాది ఎకరాల భూమిని కౌలుకు చేస్తున్న నిరుపేద రైతులకు పట్టాలు ఇప్పించారు. మాడుగులలో విద్యా సౌకర్యాల కోసం హైస్కూల్ ఏర్పాటు, పోస్ట్ ఆఫీస్ స్థాపన, గ్రంథాలయ అభివృద్ధి, సహకార సొసైటీ అధ్యక్షుడిగా, హరిజన హాస్టల్ వ్యవస్థాపకునిగా, సేవలందిస్తూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు.నేటికి వారి వారసులు నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్నారు.

నేటి తరానికి ఆయన జీవితం ఒక దిక్సూచి. అటువంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత.అయితే నేటికి సమరయోధుల కుటుంబాలకు ప్రభుత్వం తగు ప్రాధాన్యత ప్రోత్సాహం అందించడం లేదంటూ వారి వారసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


---

## 2047 వికసిత భారత్‌కు యువతే అసలు మూలధనం

(సి.హెచ్.ప్రతాప్)

ఒక దేశ భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే దాని ఆకాశహర్మ్యాలను, రహదారులను, రైల్వేలను చూడాల్సిన అవసరం లేదు. ఆ దేశంలోని తరగతి గదుల్లో కూర్చున్న విద్యార్థులను, ప్రయోగశాలల్లో కొత్త ఆలోచనలకు పదును పెడుతున్న యువతను, పొలాల్లో కొత్త పద్ధతులు అనుసరిస్తున్న యువ రైతులను, చిన్న పట్టణాల నుంచి వ్యాపార కలలతో ముందుకు వస్తున్న యువ పారిశ్రామికవేత్తలను చూస్తే చాలు. వారి ఆలోచనలు, ఆశలు, నైపుణ్యాలే రేపటి దేశ చిత్రాన్ని ఆవిష్కరిస్తాయి. అందుకే 2047 వికసిత భారత్ లక్ష్యానికి యువతే అసలు మూలధనం.

భారత్ యువ దేశం. ఇది కేవలం జనాభా గణాంకం కాదు; ప్రపంచంలోనే అరుదుగా లభించే ఒక గొప్ప అవకాశం. యువతలోని శక్తి, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అందిపుచ్చుకునే సామర్థ్యం దేశ ఆర్థిక ప్రగతికి ఇంధనంగా మారగలవు. కృత్రిమ మేధ నుంచి అంతరిక్ష సాంకేతికత వరకు, స్టార్టప్‌ల నుంచి ఆధునిక వ్యవసాయం వరకు కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్న యువత ఇప్పటికే ఈ సామర్థ్యాన్ని చాటుతోంది. అయితే యువ జనాభా అధికంగా ఉండటం మాత్రమే అభివృద్ధికి హామీ కాదు. యువ చేతులకు పని, యువ మేధస్సుకు సరైన విద్య, యువ ఆలోచనలకు అవకాశాలు లభించినప్పుడే జనాభా బలం జాతీయ సంపదగా మారుతుంది. మారుతున్న ప్రపంచంలో ఒకసారి సంపాదించిన డిగ్రీ జీవితాంతం సరిపోదు. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవడం యువతకు తప్పనిసరి అవుతోంది. ఇక్కడ విద్యా వ్యవస్థ పాత్ర కీలకం. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడం మాత్రమే విజయానికి కొలమానం కాకూడదు. ప్రశ్నించడం, పరిశోధించడం, సమస్యను గుర్తించి పరిష్కారం వెతకడం, బృందంగా పనిచేయడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం వంటి సామర్థ్యాలకు ప్రాధాన్యం పెరగాలి. 'ఏం చదివావు?' అన్న ప్రశ్నతో పాటు 'ఏం చేయగలవు?' అన్న ప్రశ్నకు సమాధానం చెప్పగలిగే విద్య అవసరం. ఈ అవకాశాలు నగరాలకే పరిమితం కాకూడదు. గ్రామీణ యువతలోనూ అపారమైన ప్రతిభ ఉంది. ఆధునిక వ్యవసాయం, డ్రోన్ సాంకేతికత, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధనం, గ్రామీణ పారిశ్రామిక రంగాల్లో వారికి సరైన శిక్షణ, మార్కెట్ అవగాహన, సాంకేతిక సహకారం లభిస్తే గ్రామాలే కొత్త ఆర్థిక కేంద్రాలుగా ఎదగగలవు. చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి వచ్చే ప్రతిభకు సరైన వేదిక కల్పించడం దేశ సమగ్ర అభివృద్ధికి అవసరం. అదే సమయంలో యువతలో బాధ్యత, క్రమశిక్షణ, సహానుభూతి, పర్యావరణ స్పృహ, సామాజిక బాధ్యత వంటి విలువలు పెరగాలి. దేశ నిర్మాణం అంటే కేవలం మంచి ఉద్యోగం సంపాదించడం కాదు; తన ప్రతిభతో మరో పదిమందికి అవకాశాలు కల్పించడం, సమాజానికి ఉపయోగపడే ఆలోచనను ఆచరణలో పెట్టడం కూడా. 2047 నాటికి భారత్ ఎలా ఉండాలన్నది ఈరోజు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ఆ భారతదేశాన్ని నిర్మించబోయేది భవిష్యత్తులో పుట్టే తరం కాదు---ఈరోజు పాఠశాలల్లో చదువుతున్న, కళాశాలల్లో నేర్చుకుంటున్న, ప్రయోగాలు చేస్తున్న, కలలు కంటున్న యువతే. అందుకే యువతను కేవలం ఉద్యోగార్థులుగా చూడకూడదు. వారిని ఆలోచనల సృష్టికర్తలుగా, పరిష్కారాల రూపకర్తలుగా, దేశ ప్రగతికి భాగస్వాములుగా తీర్చిదిద్దాలి. యువశక్తికి విద్యను, నైపుణ్యానికి అవకాశాన్ని, ప్రతిభకు వేదికను, ఆలోచనలకు స్వేచ్ఛను అందించగలిగితే 2047 వికసిత భారత్ ఒక లక్ష్యంగా మిగలదు---కోట్లాది యువ కలలు కలిసే సాకారమయ్యే భారత భవిష్యత్తుగా మారుతుంది.




## నేడు తుమ్మపాలలో ఆరోగ్య భారతి సదస్సు

**అనకాపల్లి, ఆగష్టు 15, జయ జయహే :**

అనకాపల్లి జిల్లా తుమ్మపాల గ్రామంలో 16న ఉదయం 11 గంటలకు " ఆరోగ్యభారతి " వారి ఆధ్వర్యంలో చదరం రామరాజు పర్యవేక్షణలో జీవనశైలిలో ఆరోగ్యంగా ఉండడం ఎలా...ఆరోగ్య సమస్యలు లేకుండా ఎలా జీవించాలి... ఆరోగ్యమే మహాభాగ్యం అనే వివిధ అంశాలపై ఉచిత అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని చదరం రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు కేంద్రంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళి కృష్ణ, అనకాపల్లి వాస్తవ్యులు విద్యావేత్త ఆధ్యాత్మికవేత్త ప్రవచనకర్త తెలుగు ఆచార్యులు ఆరోగ్య ప్రసంగకర్త ఏ బాల సౌజన్యకుమారి వారిచే ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ సదస్సునకు అందరూ ఆహ్వానితులేనని ప్రకటించారు. ప్రవేశం ఉచితమని, స్థలం అనకాపల్లి జిల్లా తుమ్మపాలెం గ్రామం గవరపేట వై.య.స్సార్. కళ్యాణ మండపంలో. జరుగుతుందని వివరించారు.



## కీతలంగిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**డుంబ్రిగూడ: ఆగష్టు 15, జయ జయహే.**

మండలంలోని కీతలంగి పంచాయతీ సచివాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బంగురు రామదాసు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని వారి పోరాట పటిమను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘుపతి, మాజీ సర్పంచ్ సుబ్బారావు, ఫేస్ అధ్యక్షులు, ఫీల్డ్ ఆఫీసర్లు మల్లేష్, భాస్కర్,పాల్గొని తమ సందేశాన్ని అందించారు. సచివాలయ సిబ్బంది అయిన డిజిటల్ అసిస్టెంట్ విజయ్ , వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, మహిళా పోలీస్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హుకుంపేట: ఆగష్టు 15. జయ జయహే,**

హుకుంపేట పంచాయతీ సచివాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ జీవితాలను అంకితం చేసిన పోరాట యోధుల చిత్ర పటా లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హుకుంపేట పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయతీలో ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి ఎంపీడీవో రమాదేవి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో ఎంతో కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీటీసీ రమా, మాజీ సర్పంచ్ పూర్ణిమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, అరకు నియోజకవర్గం టీడీపీ మహిళా అధ్యక్షురాలు శిడగం.సూర్యకాంతం, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అరకులోయ: ఆగస్టు 15. జయ జయహే.**





అరకు వేలి సెయింట్ జోసెఫ్ స్కూల్ కాలేజీలో ముఖ్యఅతిథిగా పాల్గొని స్కూల్ ప్రిన్సిపాల్ బిందు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్యం దినోత్సవం జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం అరకు వేలి పోలీస్ స్టేషన్ లో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు, అనంతరం జాతీయ గీతాలాపన చేసి విద్యార్థులకు సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టి స్వాతంత్ర్యం దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి స్వాతంత్ర్యం సమరయోధుల త్యాగాలను స్మరించుకోవా లన్నారు. స్వాతంత్ర్యం సమరయోధుల గురించి గుర్తు చేసి వాళ్లు దేశం గురించి చేసిన త్యాగాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరకు వేలి ఎస్సై టీ మల్లేశ్వరరావు. పోలీస్ సిబ్బంది విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## పినకోట బాలుర పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు

**అనంతగిరి: ఆగష్టు 15. జయ జయహే**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట బాలుర పాఠశాలలో శనివారం ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోంబాబు మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుని కొన్ని ప్రశంసలు వివరించారు. తదనంతరం ఈ కార్యక్రమానికి పాల్గొన్న భూమి దానంగా పాఠశాలకు ఇచ్చిన ధర్మకర్తలకు పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం ఉత్సాహంగా పాల్గొని,పిల్లల తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు ఆహ్వానం పలుకుతూ, ఘనంగా ఆహ్వానించి, 80 స్వతంత్ర దినోత్సవం జరుపుకున్నారు.



## కెనరా విద్యా జ్యోతి పథకం కింద విద్యార్థులకు స్కాలర్షిప్పు పంపిణీ

**అచ్యుతాపురం, ఆగష్టు 15, జయ జయహే:**

అచ్యుతాపురం మండల కేంద్రం అచ్యుతాపురంలో 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అచ్యుతాపురం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా విద్యా జ్యోతి పథకం కింద ఆరుగురు ఉత్తమ విద్యార్థులకు స్కాలర్షిప్లను కెనరా బ్యాంక్ మేనేజర్ చేకూరి స్రవంతి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ఆఫీసర్ మానస జోగారావు నగేష్, హెరిటేజ్ డైరీ మేనేజర్ కొండ్రపు శేషు, అచ్చుతాపురం హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, కెనరా బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యను ప్రోత్సహించడం కోసం కెనరా విద్యా జ్యోతి పథకం కింద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు స్థానిక బ్యాంకు మేనేజర్ స్రవంతి తెలిపారు.



## గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, ఆగష్టు 15, జయ జయహే :**

విశాఖపట్నం కేంద్ర గ్రంథాలయంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సహనం, ధైర్యసాహసాలతో ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా, ప్రాణాలను సైతం లెక్కచేయని ధీరుల పోరాట ఫలంగా భారతదేశానికి స్వాతంత్ర్యం దక్కిందన్నారు. ఈ 80 ఏళ్లుగా స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్న మనమందరం ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వారిని స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తు చేసుకోవడం, వారి స్ఫూర్తిని రాబోయే తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ జెన్ జి యుగంలో భారత దేశ సార్వభౌమత్వాన్ని ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల తెలియజేసే విధంగా రూపకల్పన చేసే విధంగా యువత ముందడుగు వేయాలన్నారు. స్వాతంత్రాన్ని దేశ సౌభాగ్యం కోసం, మన భవిష్యత్ తరాల కోసం, భావి భారత నిర్మాణాన్ని నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ బుర్రి కుమార్ రాజా మరియు గ్రంధ పాలకులు పాల్గొన్నారు



## దేశాన్ని కాపాడాలి: మార్గాని భరత్

**రాజమహేంద్రవరం: జయ జయహే : ఆగష్టు 15**

రాజమహేంద్రవరం వి ఎల్‌పురంలోని వైసిపి సిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉభయ రాష్ట్రాల బిసి జెఏసి చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంపి , వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ, కుటుంబాన్ని కాపాడినట్టే దేశాన్ని కాపాడే బాధ్యత యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినా రాజమండ్రికి మాత్రం ఇంకా నిజమైన స్వేచ్ఛ వచ్చినట్లు కనిపించడం లేదన్నారు. మెడికో ప్రియాంక హత్య అత్యంత దారుణమని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసిపి అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కేసును ప్రమాదంగా చూపించి నిందితులను కాపాడేందుకు పోలీసులు, కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నించారని ఆరోపించారు. వైసిపి సోషల్ మీడియా విడుదల చేసిన సిసి టివి ఫుటేజీతో కేసులో మార్పులు జరిగి నిందితులకు బెయిల్ రాకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలకు న్యాయం జరుగుతోందా అనే సందేహాలు కలుగుతున్నాయని, మీ కుటుంబంలో ఇలాంటి ఘటన జరిగితే కూడా ఇలాగే స్పందిస్తారా అని ప్రశ్నించారు. నగరంలో మద్యం, గంజాయిఅక్రమాలు పెరగడం నేరాలకు కారణమవుతోందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో విద్య, వైద్యం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి అక్రమాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుర్రం గౌతం, వివిధ విభాగాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.



## ధవళేశ్వరంలో క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్.

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగష్టు 15:**

రాష్ట్రవ్యాప్తంగా హస్తకళాకారులకు ముడి కలప కొరతను తీర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. ధవళేశ్వరం వద్ద సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును ప్రారంభించిన ఆయన, మరో ఆరు ప్రధాన క్లస్టర్లలో ఏర్పాటు చేసిన వుడ్ బ్యాంకులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్రంలోని సుమారు 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ఈ వుడ్ బ్యాంకులు ఉపయోగపడనున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలప అందుబాటులో ఉంచగా, వచ్చే ఐదేళ్ల అవసరాలకు సరిపడా కలపను నిల్వ చేయనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఏటికొప్పాక, కొండపల్లి, మాధవమాల, శెట్టిగుంట, బొబ్బిలి తదితర హస్తకళల క్లస్టర్ల కోసం ప్రత్యేక వుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశారు. అనంతరం సతీమణి అన్నా కొణిదెలతో కలిసి కళాకృతుల ప్రదర్శనను తిలకించిన ఉప ముఖ్యమంత్రి, కళాకారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కళాకృతులపై, కలప దుంగలపై ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ల ద్వారా కళాకారుల వివరాలు, తయారీ విధానం, కలప మూలం, చెట్టు వయస్సు వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు శ్రీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నీటిపారుదల సంస్థ చైర్మన్ శ్రీ వేగుళ్ల లీలాకృష్ణ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, పిసిసిఎఫ్ పి.వి. చలపతిరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జ్యోతి, కన్జర్వేటర్ శ్రీ ఎన్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం.. గాలి సుబ్బరాజు జన్మదిన వేడుకలు ఘనంగా

**రాజమహేంద్రవరం: జయ జయహే**

: ఆగస్టు 15:ధవళేశ్వరానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, ప్రముఖ సామాజిక సేవకుడు, గాలి సుబ్బరాజు ఫౌండేషన్ చైర్మన్ గాలి సుబ్బరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేశభక్తి, సేవాభావం, మానవతా విలువలను చాటిచెప్పేలా ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి, భారతమాతకు వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజునే గాలి సుబ్బరాజు జన్మదినం కూడా కావడంతో వేడుకలు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధవళేశ్వరంలోని వారి వర్క్‌షాప్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాజిక సేవకు పెద్దపీట వేస్తూ వికలాంగులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే ఏసుప్రభువు సేవలో ఉన్న దైవజనులను ప్రత్యేకంగా



ఆహ్వానించి ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఐకమత్యంతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గాలి సుబ్బరాజు మాట్లాడుతూ, "మనకు లభించిన స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల త్యాగఫలం. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి భారతీయుడి బాధ్యత. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి. సమాజ సేవే నిజమైన సేవ" అని పేర్కొన్నారు. సమాజంలోని




బలహీన వర్గాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఆతిథ్య విందు ఏర్పాటు చేశారు. అభిమానులు గాలి సుబ్బరాజును ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఆప్యాయంగా వేడుకలను జరుపుకోవడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. దేశభక్తి, సేవా తపన, సామాజిక బాధ్యత, మానవతా విలువలను ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ కార్యక్రమం ధవళేశ్వరంలో విశేషంగా ఆకట్టుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటు జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో అనుసంధానించి నిర్వహించిన గాలి సుబ్బరాజును పలువురు అభినందించారు.



# ఘనంగా గ్రామీణ యువజన మందిరం 62వ వార్షికోత్సవం

**మునగపాక, ఆగస్టు 15, జయ జయహే:**

మునగపాకలో రాష్ట్ర స్థాయిలో పేరుగాంచిన గ్రామీణ యువజన మందిరం 62 వార్షికోత్సవ వేడుకలను మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఆర్ఈసీఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జడ్పీటీసీ పెంటకోట సోంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువజన మందిరం కోశాధికారిగా వ్యవహరిస్తూ, మరణించిన దాడి సీతారాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దాడి సీతారాం సేవలను, యువజన మందిరానికి సీతారాం అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్ల సంజీవరావు, యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్, మల్ల జోగారావు, ఆడారి కాశి బాబు, మల్ల రామ జగన్నాథం, కోనపల్లి రామ్మోహన్రావు, ఆడారి రాంబాబు, కాళ్ల జగ్గారావు, దాడి జమున, ఎంపీపీ మొల్లేటి కృష్ణవేణి, శంకర్, నారాయణరావు గ్రామీణ యోజన సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో జండా ఆవిష్కరించిన ఎంపిపి కృష్ణవేణి

**మునగపాక, ఆగస్టు 15, జయ జయహే:**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మునగపాక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులు గూర్చి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి, ఎంపీటీసీ మద్దాల వీర్ నాయుడు, మొల్లేటి వినోద్, మొల్లేటి శంకర్, బొడ్డేడ బుజ్జి, పలువురు పాల్గొన్నారు.

# పశువైద్యశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గార్లదిన్నె ఆగస్టు 15 :(జయ జయహే)**




మండల కేంద్రంలోని పశువైద్యశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమ-రయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని డాక్టర్ రమేష్ సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తి, సేవాభావంతో ప్రజలకు, రైతులకు మరియు పశు పోషకులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది, పశుపోషకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# పిన్నకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్యం దినోత్సవం వేడుకలు

**అనంతగిరి : ఆగస్టు 15. జయ జయహే.**

అనంతగిరి మండలం, పినకోట పంచాయతీలో, 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈరోజు ఘనంగా స్వతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం డాక్టర్ చైతన్య, డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ, రోగులపట్ల బాధ్యత వహించి వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరీక్షించి మందులు అందించాలని బృందాన్ని తెలిపారు. రోగి పరిస్థితిని గమనించి పరీక్షలు చేసి మందులు ఇచ్చి తగు జాగ్రత్తలు పాటించమని చెప్పాలన్నారు. ముఖ్యంగా సీజనల్ లో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు పాటించమన్నారు.



# పినకోట బాలుర పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతగిరి, జయ జయహే**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట బాలుర పాఠశాలలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోంబాబు మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుని కొన్ని ప్రశంసలు వివరించారు. తదనంతరం ఈ కార్యక్రమానికి పాల్గొన్న భూమి దానంగా పాఠశాలకు ఇచ్చిన ధర్మకర్తలకు పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం ఉత్సాహంగా పాల్గొని,పిల్లల తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు ఆహ్వానం పలుకుతూ, ఘనంగా ఆహ్వానించి, 80 స్వతంత్ర దినోత్సవం జరుపుకున్నారు.



# డీఎంవో వరప్రసాద్‌రెడ్డికి జిల్లా ఉత్తమ అధికారి అవార్డు

## జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి చేతులు మీదుగా అవార్డు ప్రధానం

**మద్దిలపాలెం:(జయ జయహే )**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా మలేరియా అధికారి జి.వర్రప్రసాద్‌రెడ్డికి అవార్డు లభించింది. ఈ అవార్డును స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యవరప్రసాద్ చేతులు మీదుగా జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ సమక్షంలో స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం అధికారులు, సిబ్బంది ఆయనకు శుభకాంక్షాలు తెలిపారు.




# అమ్మ వృద్ధాశ్రమం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు,ఆగస్టు 15 (జయ జయహే )**


స్వాతంత్ర సమరయోధులు కలలుగన్న స్వేచ్ఛాయుత, సమృద్ధి,శాంతియుత దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ డాక్టర్ కె.ఎల్ రాజు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లోని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ వృద్ధాశ్రమంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను ప్రతి ఒక్కరు స్మరించుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. పెదకూరపాడు తహసిల్దార్ కుంభ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన మహనీయుల త్యాగాలు ఆదర్శనీయమని అన్నారు. భారతదేశ గౌరవానికి, సమగ్రతకు, సార్వభౌమాధికారానికి చిహ్నం మన జాతీయ జెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు,కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ప్రతినిధులు షేక్ లియాకత్ ఆలీ,గ్రామ పెద్దలు కాలువ అప్పారావు,చెంబేటి వెంకటేశ్వర్లు,గోగులపాటి కోటేశ్వరరావు,విలేజ్ రెవెన్యూ అధికారులు ప్రసాదరావు,సిలువ కుమార్,నాయుడమ్మ శ్రీకాంత్, వేదా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ళ పట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, ఆగస్టు 15,జయ జయహే.**

శ్రీకాళహస్తి ఆర్డీవో ఆఫీస్‌లో ఆగస్ట్ 15న జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఇళ్ల పట్టాలు,భూ హక్కు పత్రాలు అందజేశారు. శ్రీకాళహస్తి అభివృద్ధికి అత్యంత కీలకమైన 'శివం టు శివం' రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన 15 మందికి ఇచ్చిన హామీ ప్రకారం రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించారు.ఏళ్ల తరబడి పట్టాలు లేక ఇబ్బంది పడుతున్న రాజీవ్ నగర్‌లోని ఎస్టీ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు పంపిణి చేశారు.



# 12 జిల్లాల్లో 75 లక్షల మంది విద్యుత్ వినియోగదారులు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ, సంస్థ పరిధిలోని 12 జిల్లాల్లో సుమారు 75 లక్షల మంది గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో నిరంతరాయ విద్యుత్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ పంపిణీ నష్టాలను కేవలం 5.61 శాతానికి తగ్గిస్తూ సంస్థ చరిత్రలోనే అత్యల్ప స్థాయిని నమోదు చేసి దేశవ్యాప్తంగా ఉత్తమ స్థానంలో నిలిచామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద 92 వేల గృహాలపై 290 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటులో భాగంగా ఇప్పటివరకు 70 వేల ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పీఎం-కుసుమ్ పథకం కింద 252 వ్యవసాయ ఫీడర్ల ద్వారా 49,533 పంపుసెట్లకు పగటిపూట విద్యుత్ సరఫరా అందించేందుకు 220 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటును చేపట్టామని, ఈ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న 9 గంటల పగటిపూట వ్యవసాయ విద్యుత్ సరఫరా ద్వారా 3.44 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. 135 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టామని, 82 మందికి కారుణ్య నియామకాలు కల్పించామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 100 మంది ఉద్యోగులకు ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి ఎం. జాహ్నవి, సంస్థ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీజీఎంలు డి. సుమన్ కళ్యాణి, వి. విజయలలిత, పి. సోల్మన్ రాజు, బి. అశోక్ కుమార్, ఎల్. మహేంద్రనాథ్, ఎస్. విజయ ప్రతాప్, ఎల్. దైవ ప్రసాద్, కార్పొరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# [illegible] దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే**

విభిన్న ప్రతిభావంతుల పాఠశాల లేబెన్స్ హిల్ఫేలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ అధ్యక్షులు సిహెచ్ కామేశ్వరరావు, క్లబ్ సలహాదారు డాక్టర్ టీవీఎస్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విభిన్న ప్రతిభావంతులైన పాఠశాల విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, రోటరీ సభ్యులు పలు మొక్కలను నాటారు. విద్యార్థులకు బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ సెక్రటరీ కె.ఎం.కె. రమేష్, ట్రెజరర్ ప్రభు జనార్ధన్, ఏపీ కిక్ బాక్సింగ్ లీగ్ ప్రెసిడెంట్ టి. దుర్గా, పాఠశాల సెక్రటరీ జనరల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.లక్ష్మి సూర్య శ్రీ, కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.ఏ చక్రవర్తి, డొమెనిక రనడే, పాఠశాల ప్రిన్సిపల్ పి. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్య శాఖలో బేగంకు ప్రశంస

**విశాఖపట్నం, ఆగస్టు 15, జయ జయహే**

వైద్య ఆరోగ్య శాఖ విశాఖ జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. బేగంకు డీఎం అండ్ హెచఓ డాక్టర్ జగదీశ్వరరావు ప్రశంసా పత్రం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం కార్యాలయం ఆవరణలో జరిగిన జెండా వందనం అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా వైద్య శాఖలో చేస్తున్న సేవలను గుర్తిస్తూ బేగం చేస్తున్న పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎం అండ్‌హెచఓ డాక్టర్ రోణంకి రమేష్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకంతో విద్యార్థులు ర్యాలీ

**చంద్రగిరి ఆగస్టు 15, జయ జయహే**



చంద్రగిరిలోని బ్లూమింగ్ బడ్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు సుమారు 1200 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. శనివారం పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్.ఎఫ్. రోడ్డు, టవర్ క్లాక్, కొత్తపేట మీదుగా మార్కెట్ యార్డు వరకు కొనసాగింది. విద్యార్థులు వందేమాతరం, జైహింద్,భారత్ మాతాకీ జై" వంటి దేశభక్తి నినాదాలతో చంద్రగిరి పురవీధులను హోరెత్తించారు. భారీ జాతీయ పతాకంతో క్రమశిక్షణగా సాగిన విద్యార్థుల ర్యాలీ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి లలిత కుమారి హాజరై విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవాన్ని పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ఆమె అభినందించారు.

## గిరిజన మహిళలతో



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: సుజాత సల్మాన్

**అరకులోయ: ఆగస్టు 15. జయ జయహే.**

అరకు: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరకు వేలి సి కాలనీలో జాతీయ జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సల్మాన్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుజాత సల్మాన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు గడిచినప్పటికీ గిరిజన ప్రాంతాల్లోని మహిళలు ఇంకా అనేక సామాజిక, ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేదరికం, నిరుద్యోగం, విద్య, వైద్యం వంటి కనీస మౌలిక సదుపాయాల కొరత కారణంగా గిరిజన సమాజం ఇప్పటికీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, రాజకీయ సామాజిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. నేటికీ మహిళల పట్ల జరుగుతున్న అనుచిత చర్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆమె ఖండించారు. గిరిజన మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, విద్యను ఆయుధంగా చేసుకుని స్వయం సాధికారత సాధించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## 80వ భారత స్వాతంత్ర దినోత్సవ



## వేడుకలలో పాల్గొన్న హోమ్ మంత్రి అనిత

**అనకాపల్లి జయ జయహే**

దేశభక్తి జాతీయ స్ఫూర్తి ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచే 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అనకాపల్లి స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ పతాకవిష్కారనికి ముఖ్యఅతిథిగా జిల్లా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అలాగే ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు దేశభక్తి జాతీయ ఐక్యత ప్రజాస్వామ్య విలువల ప్రతిబించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందరూ భాగస్వాములు కావడం జరిగింది అనంతరం అక్కడ ఎన్టీఆర్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన చిన్నారుల నాట్య విన్యాసాలు, వివిధ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ ప్రభుత్వ సకటాల ప్రదర్శన పోలీసుల ప్యారేడ్ స్కాట్ విద్యార్థుల మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శన అక్కడ వచ్చిన ప్రేక్షకులను ప్రభుత్వ అధికారులను రాజకీయ నాయకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు ప్రభుత్వ అధికారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జండా ఎగరవేసిన కొణతాల

**అనకాపల్లి జయ జయహే**




80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించడం జరిగింది స్థానిక రింగ్ రోడ్డు లోపల జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు మహాత్మా గాంధీ భగత్ సింగ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అల్లూరు సీతారామరాజు వంటి ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితమే మన స్వాతంత్రం అని ఆయన పేర్కొన్నారు నేడు భారత్ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ముందుకు సాగుతోందని 247 నాటికి వికసిత భారతదేశాన్ని నిర్మించాలని లక్ష్యంతో దేశం ముందుకు వెళుతుందని కులం మతం ప్రాంతం అనే బేధాలు అతీతంగా మనమంతా ఐక్యంగా నిలిచి దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేయాలని ముఖ్యంగా యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎంతో బాధ్యతతో ముందుకు సాగాలని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి అగ్రగామిగా నిలవాలని ఆంకాక్షిస్తూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆర్డీఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**శ్రీకాళహస్తి, ఆగస్టు 15,జయ జయహే.**

ఆర్డీఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని అధికారులతో, కూటమి నాయకులతో, ప్రజలందరితో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర ప్రగతికి, ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చామని ఎమ్మెల్యే అన్నారు. పేదరిక నిర్మూలనతో పాటు విద్య, వైద్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనలో ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. రానున్న రోజుల్లో మన శ్రీకాళహస్తిని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, నియోజకవర్గ స్థాయి అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలు పంపిణి

**తిరుపతి,ఆగస్ట్ 15,జయ జయహే.**

టీటీడీ పరిపాలనా భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం టీటీడీ భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి టీటీడీ ఛైర్మన్ ప్రసంగించారు. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 38 మంది అధికారులు, 281 మంది టీటీడీ ఉద్యోగులు, స్విమ్స్‌కు చెందిన 6 మంది, ఎస్వీబీసీకి చెందిన 6 మంది ఉద్యోగులకు ఐదు గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే ఉద్యోగుల పిల్లల్లో ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన 33 మంది విద్యార్థులకు రూ.4,116 చొప్పున, పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 29 మంది విద్యార్థులకు రూ.2,116 చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు.



## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**పూతలపట్టు, కాణిపాకం ఆగస్టు 15, జయ జయహే.**

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**శ్రీకాళహస్తి, ఆగస్టు 15,జయ జయహే.**

తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలగురవం బాబు మాట్లాడుతూ నాడు ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలే కారణమని, ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని కోరారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి స్వాతంత్రం వచ్చి నేటికీ 80 సంవత్సరాలు అవుతుందని నేడు దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉందంటే నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతిరూపమని, ప్రతి ఒక్కరూ నాటి స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని, యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని వారితోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిబాబు, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, తడ మండల అధ్యక్షులు భాస్కర్, బాబు, చందు తదితరులు పాల్గొన్నారు.



## బస్టిల్ బీస్ ప్రీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం జయ జయహే**

ఎంవీపీ కాలనీలోని బస్టిల్ బీస్ ప్రీ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ అనూష ఆధ్వర్యంలో ఘనంగా, నిర్వహించారు. చిన్నారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని జాతీయ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి డాన్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఏ. నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి డి.ఏ. నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛా భారతదేశం లభించిందని తెలిపారు. పిల్లల్లో చదువుతో పాటు క్రీడా స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు పాఠశాలలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. అనూష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చిన్నారులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయినులు ప్రియ, దుర్గ భవాని, భవాని దేవి తదితరులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.



## "స్వాతంత్ర్య స్ఫూర్తితో సేవలందిద్దాం: ఎస్పీ"

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు15 :**

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి. నరసింహ కిషోర్, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనంస్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ, పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసినమహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూఅంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛను, దేశ గౌరవాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, పోలీసు శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి ఐలు, ఎస్సైలు, ఎఆర్ సిబ్బంది, కార్యాలయ అధికారులు, మంత్రివర్గ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణరాయపురంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెందుర్తి,ఆగస్టు 15: (జయ జయహే )**

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్ములు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలని కృష్ణరాయపురం ఎన్ఏడి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బీటీ.మూర్తి అన్నారు. కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్రానికి ముందే జన్మించిన 86 ఏళ్ల వయసులో వున్న కాలనీ వాసులు పీఆర్కే రావు, పి. గోపాలరావు లను సత్కరించారు. ఈ సందర్బంగా కాలనీ అధ్యక్షులు బీటీ మూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పరస్పర సహకారం తో సమిష్టి గా కాలనీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకొందామని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కోటేశ్వరరావు, కోశాధికారి బి. అప్పారావు, కాలనీ ప్రతినిధులు వీ. ఎస్. కృష్ణ, బి. రవికాంత్, నమ్మి శ్రీను,భాస్కర్, హుస్సేన్, మూర్తి,నీలకంఠం, రామ్ కుమార్, ప్రసాద్, ఇస్మాయిల్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న బియన్ కండ్రిగ ఎస్సై హరిప్రసాద్

**బి యన్ కండ్రిగ, ఆగస్టు 15,జయ జయహే.**



బుచ్చినాయుడు కండ్రిగ మండల సబ్ ఇన్‌స్పెక్టర్ బి.హరిప్రసాద్‌కు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అవార్డు లభించిందని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు .జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ చేతుల మీదుగా ఆయన ఈ బహుమతిని అందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తూ,సమాజ శ్రేయస్సే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ క్లిష్ట సమయాల్లోనూ గురుతర బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,శాఖ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన ఆయన నిష్కళంక సేవలను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా కొనియాడారు. తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రజా రక్షణలో ఆయన కనబరిచిన కర్తవ్య దీక్షకు దక్కిన లౌకిక గౌరవమిది అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషకరమని తెలిపారు. ప్రజా శ్రేయస్సే, విధి నిర్వహణలో ముఖ్యమని మండలంలో శాంతి భద్రతలు కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడటమే తన ధ్యేయమని అయన తెలిపారు.

## భర్తను హతమార్చిన భార్య

### చోడవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**చోడవరం ఆగస్టు 15 జయ జయహే**



చోడవరం పంచాయతీ పరిధిలోని రామ్మోహన్‌రావుపేట, అంబేద్కర్ కాలనీలో భర్త మృతి చెందిన ఘటనకు సంబంధించి చోడవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం అంబేద్కర్ కాలనీకి చెందిన కొండ్ల వెంకటరావు (58) తన భార్య ఇందిరతో కలిసి అనకాపల్లిలోని తమ కుమార్తె ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వచ్చారు. గత ఆరు నెలలుగా వెంకటరావు, ఇందిర మధ్య తరచూ కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.అదే రోజు ఉదయం వెంకటరావు సోదరి యెడ్డా వరలక్ష్మికి ఆమె భర్త నరసింహమూర్తి ఫోన్ చేసి, వెంకటరావు ఇందిర మధ్య గొడవ జరుగుతున్నట్లు తెలియజేసి, వారి ఇంటికి వెళ్లి చూడమని సూచించాడు. దీంతో వరలక్ష్మి తన అన్న ఇంటికి వెళ్లగా, వెంకటరావు రక్తపు మడుగులో మృతి చెంది పడి ఉండటాన్ని గమనించింది.అక్కడ ఉన్న ఇందిర, తానే వెంకటరావును హత్య చేసినట్లు చెప్పినట్లు వరలక్ష్మి తన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో భయపడిన వరలక్ష్మి ఇంటి బయటకు వచ్చి తన బంధువులకు సమాచారం అందించి, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది.సదరు ఫిర్యాదు మేరకు చోడవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని బంధువులు సమక్షంలో శవ పంచాయతీ చేసి, పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి కి తరలించారు. సంఘటనకు దారితీసిన కారణాలు, మృతుడికి కలిగిన గాయాలు, హత్యకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న వస్తువు/ఆయుధం తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.సంఘటనకు సంబంధించి లభించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించి, కేసు దర్యాప్తును అన్ని కోణాల్లో కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో నిర్ధారణయ్యే అంశాల ఆధారంగా సంబంధిత వ్యక్తిపై చట్టప్రకారం తదుపరి చర్యలు ఉంటాయన్నారు.




## ఉత్తమ కార్యదర్శిగా గంగాధర్

**చోడవరం,ఆగస్టు 15,జయ జయ హే**

చోడవరం పంచాయతీ కార్యదర్శి గంగాధర్ కి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా అవార్డు ఆనించింది. అలాగే చోడవరం జూనియర్ అసిస్టెంట్ రాజా కు ఉత్తమ అవార్డు లభించింది.వీరికి శనివారం అనకాపల్లి లో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి అనితా అవార్డులు ప్రశంసా పత్రాలు అందజేశారు.



## మృతుని కుటుంబానికి 25000 ఆర్ధిక సాయం

**మాడుగుల, ఆగస్టు 15, జయ జయ హే**

మాడుగుల మండల కింతలి గాదిరాయి రూరల్ వాసవి క్లబ్ సభ్యులు పుట్టా నాగరాజు ఇటీవల మృతి చెందారు. దీంతో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారు మృతుని కుటుంబానికి మహాప్రస్థానం పథకం ద్వారా అందించే 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం జిల్లా గవర్నర్ పివి రమణమూర్తి సత్యవరం గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇసి అధికారి ఎస్ శ్రీను, క్యాబినెట్ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ పుట్ట మాధవి, జిల్లా అధికారులు పీ మోహన్ రావు, అనపగడ్డి హరినాధ బాబా, క్లబ్బు అధ్యక్షుడు కే గున్నయ్య శెట్టి, క్లబ్ పిఎస్టీలు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ సూర్య ప్రకాష్ రావుకు, మహాప్రస్థానం ఇంచార్జ్ సెంథిల్ కుమార్ కు మృతుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొయ్యూరు:(జయ జయహే ) న్యూస్ ఆగస్టు 16,**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొయ్యూరు మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండా వందనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.టీడీపీ--బీజేపీ--జనసేన కూటమి నాయకులతో పాటు వైసీపీ నాయకులు సైతం వేర్వేరుగా జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.శరభన్నపాలెంలో టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. జాతీయ సమైక్యత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు, అధికారులు పేర్కొన్నారు.



## తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**విజయనగరం (జయ జయహే)**

వై.జంక్షన్ దగ్గర నగర తూర్పుకాపుఐక్యత సంక్షేమసంఘం కార్యదర్శి మజ్జి శ్రీను ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యతిధిగా తెలుగుదేశంపార్టీ బిసినేత మరియు ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపుఐక్యత సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడిశ్రీను పాల్గొన్ని జాతీయపతకంని వేగరవేశారు అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు గాడిశ్రీను మాట్లాడుతూ: సైనికులకు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాతంత్ర్య వచ్చి 80సంవత్సరాలు అవుతున్న మన సమాజంలో అరాచకా మరియు నేరాలకు దూరంగా ఉండాలని అలాగే దేశంనికి మరియు భగవంతుడికి భక్తి కి దగ్గరగా ఉండాలని గాడిశ్రీను ప్రజలను కోరారు విద్యార్థులు యువత చదువుతో పాటు క్షమశిక్షణఉండాలని మనరాష్ట్రంలో ప్రతిరోజు ఎన్నోనేరాలు మరియు ఎన్నోహత్యలు జరుగుతున్న తరుణంలో దేశంకోసం పోరాడిన ఎందరో మహానుభావులు త్యాగాలను మనం మైమర్చిపోయాంని గాడిశ్రీను ఆవేదనవ్యక్త చేశారు విద్యార్థులుమరియు యువత చదువుతో పాటు క్రీడా రంగమ్ అభివృద్ధికి దేశంకోసం పాటు పడాలని కొనియాడారు ఈకార్యక్రమంలో : జనసేన నాయకులు వట్టికూటి వేణుగోపాల్ కృష్ణ, మజ్జి శ్రీను జొన్నపల్లి జగ్గారావు, మడక సత్తిబాబు, మజ్జి దాలినాయుడు, నరసింహమూర్తి, సత్యనారాయణ ,బంగారరాజు, మడక శ్రీను, జొన్నపల్లి బాపిరాజు, కొమ్మొజు మణి, వెన్నేటి సత్యనారాయణ, పప్పాల సత్తిబాబు, బుజ్జి, మెకానిక్ శ్రీను పాల్గొన్నారు





## మహిళ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌కు అవార్డు

**అరకులోయ: ఆగస్టు 15. జయ జయహే**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అరకు వేలి ప్రిన్సిపాల్ ఆర్ కుసుమ కుమారి కు విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ, మహిళలు విద్యను అభ్యసిస్తే ఏదైనా సాధించగలరనే ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థినుల్లో నింపుతున్నందుకు "స్ఫూర్తిదాయక ప్రశంసా పత్రం" అందజేశారు.అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రస్తుతం డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్‌గా పనిచేస్తున్న పి చలపతిరావు కు విద్యా రంగంతో పాటు పర్యాటక రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ "ఉత్తమ ప్రశంసా పత్రం" అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టీ నిశాంతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

## వేడుకగా శ్రీ అభయ్ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

**శ్రీకాళహస్తి, ఆగస్టు 15,జయ జయహే.**



శ్రీకాళహస్తి బహుదూర్ పేట, ఉప్పు వీధి లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సంజీవరాయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా గణపతి పూజ, ఆదిత్యాది నవగ్రహ, పంచపాలక, అష్ట దిక్పాలక సీతారామ స్వామి వార్లకు, మూల విరాట్ శ్రీ సంజీవరాయ స్వామి వారి స్వరూపమైన ఆంజనేయ స్వామి వారికి ఆవాహన మూల బీజాక్షర జపహోమములు, స్వామివారి సంప్రోక్షణ కళా వహహన నిర్వహించారు. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## ఎంవిఆర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అనకాపల్లి జయ జయహే**

ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలు పునాదుల పైన మన భారతావని నేడు ప్రపంచంలోనే అగ్ర గా మీద ఎదుగు తోందని వారి ఆశయాలను గుండెల్లో నింపుకొని నవభారత నిర్మాణంలో మరియు సమాజ సేవలో మనమందరం భాగ్యస్వామ్యం కావడమే ఆ అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ప్రముఖ వ్యాపారవేత్త బిజెపి ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) పేర్కొన్నారు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని నరసింహారావు పేట ప్రాంతంలో గల ఎంవిఆర్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పండగ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి ఈ వేడుకలు ఎంవిఆర్ తనయుడు ముత్యాల సతీష్ జాతీయ జెండాను ఎగరవేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అక్కడ వచ్చిన వారందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సీఈవో బలరాం ఆఫీస్ ఇంచార్జ్ విష్ణువర్ధన్ ఎలమంచిలి ఇంచార్జ్ గై పూరి రాజు కార్యాలయ సిబ్బంది అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్"ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు


**విజయనగరం, ఆగస్టు 15: (జయ జయహే )**

అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అయ్యన్నపేట జంక్షన్, వాటర్ ప్లాంట్ వద్దనున్న మున్సిపల్ నడక మైదానంలో శనివారం ఉదయం జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు సి.హెచ్. రమణ, కార్యదర్శి కోట్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఎ . తిరుపతిరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఎ. తిరుపతిరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు, గౌరవ సలహాదారులు డాక్టర్ ఏ.ఎస్. ప్రకాష్ రావు మాస్టారు, గౌరవ అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, క్లబ్ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు, సామాజిక కార్యకర్త త్యాడ రామకృష్ణారావు (బాలు), డిప్యూటీ గవర్నర్ తాడ్డి ఆదినారాయణ, హరితరక్షక్ గుదే గోవిందరావు హాజరయ్యారు.

## తిరుమలలో భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులు సంయమనం పాటించాలి

### టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు

**తిరుమల,ఆగస్ట్ 15,జయ జయహే.**



శని, ఆదివారాలు సెలవులు కావడంతో తిరుమలకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల శిలాతోరణం వరకు బారులు తీరాయి.ప్రస్తుతం దర్శన టికెట్లు, టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. ఆగస్టు 14వ తేదీన మొత్తం 73,699 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 39,884 మంది తలనీలాలు సమర్పించగా, హుండీ ద్వారా రూ. 4.03 కోట్ల ఆదాయం లభించింది. అదేవిధంగా, టీటీడీ మొత్తం 4.31 లక్షల లడ్డూలను విక్రయించగా, 2.41 లక్షల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించింది.శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. భక్తులు తిరుమల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తమ యాత్రను ముందుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. దర్శన సమయంలో సంయమనం పాటిస్తూ, టీటీడీ సిబ్బందికి సహకరించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 15,జయ జయహే.**



శ్రీకాళహస్తి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. శ్రీకాళహస్తి కోర్టు ఆవంణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ అదనపు జిల్లా జడ్జి లాలస పెదగాడి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా కోత ఆవరణలో గౌరవ న్యాయమూర్తి చేతుల మీదుగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీకాళహస్తి సబ్ జైలులో జైలు సూపరేండెంట్ కసాన్ నాయక్ జాతీయ పథాకావిష్కరణ చేశారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com